# జనరల్ సైన్స్

## పర్యావరణ సంబంధ సమకాలీన అంశాలు

1. ఇటీవల NABARD (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) కింది ఏ పర్యావరణ సంబంధ సంస్థతో ప్రధాన గుర్తింపు ఒప్పందం (AMA – Accreditation Master Agreement) పై సంతకం చేసింది?

ఎ) GCF – గ్రీన్ క్లైమేట్ ఫండ్

బి) WWF – వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్

సి) IUCN – ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్

డి) IGF – ఇంటర్నేషనల్ గ్రీన్ బ్యాంక్

2. GCF కి సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలేవి?

i) దీన్ని దక్షిణ కొరియాలో స్థాపించారు.

ii) దీన్ని UNFCC (United Nations Framework Convention on Climate Change) అధీనంలో ఉన్న సంస్థగా పేర్కొనవచ్చు.

iii) 2015లో అమల్లోకి వచ్చిన పారిస్ ఒప్పందానికి ఇది కేంద్ర బిందువు.

iv) సుమారు 24 మంది సభ్యులు ఉన్న ఒక బోర్డు ఆధీనంలో దీని పరిపాలన సాగుతుంది.

v) అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వాతావరణ మార్పులను నిరోధించడానికి దీన్ని స్థాపించారు.

ఎ) i, ii, iii మాత్రమే  బి) i, iii, v మాత్రమే

సి) ii, iv, v మాత్రమే  డి) i, ii, iii, iv, v

3. పులుల సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రపంచవ్యాప్తంగా 'గ్లోబల్ టైగర్ డే' సాధారణంగా ఏ రోజు నిర్వహిస్తారు?

ఎ) జులై 30  బి) జులై 29  సి) మే 21  డి) మే 26

4. సెయింట్ పీటర్స్‌బర్గ్ డిక్లరేషన్ కిందివాటిలో దేనికి సంబంధించింది?

ఎ) అంతరిస్తున్న పాముల సంరక్షణ, వాటి జనాభా పెంపుదల.

బి) పులుల సంరక్షణ, 2022 నాటికి ద్విగుణీకృత పులుల సంఖ్యను సాధించడం.

సి) ఖడ్గమృగాలను జాతీయ పార్కుల్లో సంరక్షించడం.

డి) సింహాలను కొత్త ప్రదేశాలకు పంపి వాటి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

5. సెయింట్ పీటర్స్‌బర్గ్ పులుల సదస్సు ఎప్పుడు జరిగింది?

ఎ) 2008  బి) 2010  సి) 2015  డి) 2017

6. 2017 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ పులుల దినోత్సవం ప్రధాన నినాదం ఏమిటి?

ఎ) పులుల సంరక్షణార్థం శుద్ధమైన ఆవరణ శాస్త్రం (Fresh Ecology for Tiger's Protection)

బి) పులుల స్థిరాభివృద్ధి సాధన (Achieving Sustainable Development Tigers)

సి) పులులు – ప్రకృతి – మనిషి (Tigers–Nature–Man)

డి) పులుల సంరక్షణార్థం పర్యావరణ మార్పు నిర్మూలన (Eradicaton of Climate change for Tiger's Conservation)



www.eenadupratibha.net

**7.** 'వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్' గణాంకాల ఆధారంగా పులుల జనాభాకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలేవి?

i) 1915 నాటికి సుమారు ఒక లక్షగా ఉన్న పులుల సంఖ్య గడిచిన శతాబ్దంలో సుమారు 97 శాతం మేర నష్టానికి గురైంది.

ii) ప్రస్తుతం పులులు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. సుమారు 2,226 పులులు ఉన్నాయని అంచనా.

iii) గడచిన కొన్ని దశాబ్దాలతో పోల్చుకుంటే ఈ దశాబ్దంలో పులుల సంఖ్యలో పెరుగుదల కొంత ఆశాజనకంగా ఉంది.

iv) భారత్, బంగ్లాదేశ్ సంయుక్త భాగస్వామ్యంలో ఉన్న పెద్ద మడ అడవి సుందర్‌బన్ ప్రపంచంలోనే అత్యధికంగా పులులు ఉన్న ప్రాంతంగా గుర్తింపు పొందింది.

ఎ) iii, iv మాత్రమే బి) i, ii, iv మాత్రమే సి) ii, iii, iv మాత్రమే డి) i, ii, iii, iv

**8.** కిందివాటిలో ప్రపంచంలోనే మొదటి హరిత మెట్రో వ్యవస్థగా సంపూర్ణంగా తయారైన మెట్రో రైలు వ్యవస్థ ఏది?

ఎ) న్యూయార్క్ మెట్రో రైల్వే కార్పొరేషన్ (NMRC)

బి) ఆస్ట్రేలియా మెట్రో రైల్ ప్రైవేట్ లిమిటెడ్ (AMRL)

సి) దిల్లీ మెట్రో రైల్వే కార్పొరేషన్ (DMRC)

డి) జపాన్ మెట్రో రైల్వే ఏజెన్సీ (JMRA)

**9.** ఇటీవల 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా' ఏడు ప్రాజెక్టులను ఆమోదించింది. అయితే 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా'కు సంబధించి కిందివాటిలో ఏది సత్యం?

i) ఇది నేషనల్ గంగా కౌన్సిల్ కార్యశీలక శాఖ

ii) దీన్ని 2011లో స్థాపించారు.

iii) దీని నిర్వహణ శైలిలో పరిపాలన శాఖ, కార్యనిర్వాహక శాఖ అనే రెండంచెల వ్యవస్థ నిర్మాణం కనిపిస్తుంది.

ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే సి) i, ii, iii డి) i, iii మాత్రమే

**10.** దోహా సవరణ (Doha Amendment) కింది ఏ పర్యావరణ ఒప్పందానికి సంబంధించింది?

ఎ) క్యోటో ప్రోటోకాల్

బి) మాంట్రియల్ ప్రోటోకాల్

సి) భారత పర్యావరణ సంరక్షణా చట్టం

డి) సామాజిక అడవుల సంరక్షణా చట్టం

**11.** క్యోటో ప్రోటోకాల్‌కు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలు?

i) క్యోటో ప్రోటోకాల్ మొదటి నిబద్ధతా సమయం 2008 నుంచి 2012 వరకు

ii) క్యోటో ప్రోటోకాల్ ద్వితీయ నిబద్ధతా సమయం 2013 నుంచి 2020 వరకు

iii) ఇది ఒక అంతర్జాతీయ హరిత గృహ ప్రభావ కారక వాయువుల ఉద్గార నియంత్రణా ఒప్పందం

iv) ఇది 2005 ఫిబ్రవరి నుంచి అమల్లోకి వచ్చింది

ఎ) i, ii, iii మాత్రమే బి) ii, iii, iv మాత్రమే సి) i, ii, iv మాత్రమే డి) i, ii, iii, iv

**12.** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇటీవల ఏ నగరంలో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న జీవక్షయం కాని ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని మధ్యంతరంగా రద్దు చేసింది?

ఎ) చెన్నై బి) తిరుపతి సి) పుణె డి) దిల్లీ

**13.** ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 24 సి) ఆగస్టు 29 డి) ఆగస్టు 10


www.eenadupratibha.net

**14.** 2017లో ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మన దేశంలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రి డా. హర్షవర్ధన్ ప్రారంభించిన కార్యక్రమం?

ఎ) గజబల ప్రదర్శన బి) గజ సఫారీ సి) గజ యాత్ర డి) గజారాధన

**15.** కింది వాయువుల్లో దేన్ని కాలుష్యకారకం కానిదిగా చెప్పవచ్చు?

ఎ) కార్బన్ డై ఆక్సైడ్ బి) పొగ సి) సల్ఫర్ డై ఆక్సైడ్ డి) నైట్రోజన్

**16.** ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే అతిపెద్ద అగ్నిపర్వత ప్రాంతాన్ని ఇటీవల ఆవిష్కరించారు. ఇది ఎక్కడ ఉంది?

ఎ) అంటార్కిటికా బి) ఆర్కిటికా

సి) ఆస్ట్రేలియా డి) పసిఫిక్ మహాసముద్రం

**17.** 2017లో నిర్వహించిన ఏనుగుల జనాభా గణనలోని అంశాల ఆధారంగా మన దేశంలో కింది ఏ రాష్ట్రంలో అత్యధికంగా ఏనుగులు ఉన్నట్లు పేర్కొనవచ్చు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక సి) తమిళనాడు డి) మధ్యప్రదేశ్

**18.** ఆవరణ వ్యవస్థ సేవా అభివృద్ధి పథకం (Eco System Service Improvement Project) ను నేషనల్ గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (ICFRE) ద్వారా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఏయే రాష్ట్రాల్లో ప్రారంభించనుంది?

i) చత్తీస్‌గఢ్ ii) మధ్యప్రదేశ్ iii) గుజరాత్

ఎ) i, ii మాత్రమే బి) ii, iii మాత్రమే సి) i, iii మాత్రమే డి) i, ii, iii

**19.** గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ అనేది కింది ఏ సంస్థకు సంబంధించింది?

ఎ) అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF)

బి) ప్రపంచ బ్యాంకు (World Bank)

సి) నాబార్డ్ (NABARD)

డి) IUCN

**20.** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించనున్న Eco System Service Improvement Project కాలపరిమితి ఎన్ని సంవత్సరాలు?

ఎ) 2 బి) 3 సి) 5 డి) 6

**21.** గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్ట్ కిందివాటిలో దేనికి సంబంధించింది?

ఎ) సౌర, పవన, ఇతర పునరుద్ధరింపదగిన వనరుల నుంచి ఉత్పత్తి చేస్తున్న విద్యుత్‌శక్తిని సమకాలీకరణం (Synchronisation) చేయడానికి నిర్దేశించింది.

బి) జీవ పునరుత్పత్తిని ప్రదర్శించే వనరుల ఉత్పత్తి, వినియోగానికి నిర్దేశించింది.

సి) పంటలు, పండ్ల వృక్షాల వ్యర్థ పదార్థాల నుంచి నవీన పద్ధతుల ద్వారా విద్యుత్ ఉత్పాదన మెరుగుపరచడానికి

డి) సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో పాశ్చాత్య సాంకేతికతను ప్రవేశపెట్టడానికి నిర్దేశించింది.

**22.** పర్యావరణ సమతాస్థితి కొనసాగాలంటే భూమిపై ఉండాల్సిన అటవీ శాతం ఎంత?

ఎ) 20 బి) 15 సి) 33 డి) 70

**23.** బయోస్ఫియర్ రిజర్వ్ ప్రాజెక్ట్‌ను మన దేశంలో ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 1985 బి) 1986 సి) 1999 డి) 1950

**24.** వృక్ష ప్లవకాలు (Phyto planktons) అనేవాటిని కింది ఏ ఆవరణ వ్యవస్థలో ఉత్పత్తిదారుల జాబితాలో చేర్చవచ్చు?

ఎ) పచ్చికబయలు ఆవరణ వ్యవస్థ (Grassland Eco – System)

బి) ఎడారి ఆవరణ వ్యవస్థ (Desert Eco – System)

సి) అటవీ ఆవరణ వ్యవస్థ (Forest Eco – System)

డి) జలావరణ వ్యవస్థ (Aquatic Eco – System)

**25.** పాదరసం వల్ల కలిగే మినిమాటా వ్యాధిని మొదటిసారిగా ఏ దేశంలో గుర్తించారు?

ఎ) కెనడా బి) ఆస్ట్రేలియా సి) జపాన్ డి) చైనా

**26.** మన దేశంలో అత్యధికంగా టైగర్ రిజర్వ్‌లు ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) కర్ణాటక బి) మధ్యప్రదేశ్ సి) ఆంధ్రప్రదేశ్ డి) పశ్చిమ్ బంగ

**27.** భారతదేశానికి సంబంధించిన కింది ఏ ప్రాంతంలో మడ అడవులు అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) పశ్చిమ్ బంగ

సి) అండమాన్, నికోబార్ దీవులు డి) లక్షద్వీప్

**28.** ప్రపంచంలో అత్యధికంగా కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను విడుదల చేస్తున్న జాబితాలో అగ్రస్థానంలో ఉన్న దేశం?

ఎ) అమెరికా బి) ఖతర్ సి) సౌదీ అరేబియా డి) చైనా

**29.** సల్ఫర్ డై ఆక్సైడ్ వల్ల కలిగే కాలుష్యానికి ప్రధాన సూచికగా కింది ఏ జీవులను పేర్కొనవచ్చు?

ఎ) బ్రయోఫైట్లు బి) శైవలాలు సి) ట్రాకియోఫైట్లు డి) లైకెన్లు

**30.** కిందివాటిలో పర్యావరణంలో కర్బన వలయానికి, కార్బన్ డై ఆయాక్సైడ్ ప్రవేశానికి సంబంధమున్న అంశాలు ఏవి?

i) కిరణజన్య సంయోగక్రియ ii) శ్వాసక్రియ

iii) కర్బన పదార్థాల విచ్ఛిత్తి iv) అగ్ని పర్వతాల విస్ఫోటనం

ఎ) i, iii మాత్రమే బి) i, ii మాత్రమే సి) ii, iii, iv మాత్రమే డి) i, ii, iii, iv

## జవాబులు

**1–ఎ; 2–డి; 3–బి; 4–బి; 5–బి; 6–ఎ; 7–డి; 8–సి; 9–సి; 10–ఎ; 11–డి; 12–డి; 13–ఎ; 14–సి; 15–డి; 16–ఎ; 17–బి; 18–ఎ; 19–బి; 20–సి; 21–ఎ; 22–సి; 23–బి; 24–డి; 25–సి; 26–బి; 27–బి; 28–బి; 29–డి; 30–సి.**

## గజ యాత్ర 2017

★ ఇది దేశవ్యాప్తంగా సుమారు 12 ఎలిఫెంట్ రేంజ్ రాష్ట్రాల్లో ఏనుగుల సంరక్షణార్థం నిర్వహిస్తోన్న ప్రచార యాత్ర.

★ ఇందులో భాగంగా కళాకారులు ఏనుగులకు సంబంధించిన కళా రూపాలతో పర్యటిస్తారు.

★ గజు మస్కట్ (Gaju Mascot) ఈ యాత్రకు చుక్కానిలా వ్యవహరించనుంది.

★ ఈ కార్యక్రమం వైల్డ్ లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (WTI) ఆధ్వర్యంలో సుమారు 15 నెలలు కొనసాగుతుంది.

**రచయిత: కొర్లాం సాయి వెంకటేష్**



www.eenadupratibha.net
www.eenadupratibha.net